విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:77 | volume::1, Issue:77 | బుధవారం 15 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

# రుణం పేరుతో భాగ్యనగరంలో మరో పెద్ద మోసం బహిర్గతం



- వాట్సాప్ లోన్ ఆఫర్‌తో లక్షల మోసం...
- సెలబ్రిటీ డీపీతో నమ్మబలికిన కేటుగాళ్లు...
- ముందస్తు ఫీజుల పేరుతో డబ్బు దోపిడీ...
- సైబర్ పోలీసులు అప్రమత్తం చేసిన హెచ్చరిక...

హైదరాబాద్ నగరంలో మరోసారి సైబర్ నేరగాళ్లు తమ మోసపూరిత ఆటతీరుతో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశారు. బేగంపేటకు చెందిన 30ఏళ్ల వ్యక్తికి లోన్ ఇస్తామని నమ్మబలికిన కేటుగాళ్లు లక్షల్లో డబ్బు పీకేశారు. ప్రభుత్వ యంత్రాంగం వరుసగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా, ఈ తరహా కేసులు ఆగడం లేదు. ప్రతి కొత్త పద్ధతితో సైబర్ మోసగాళ్లు అమాయకులను వలలోకి దిస్తున్నారు. ఫౌండర్ సల్మాన్ ఖాన్ పేరుతో వాట్సాప్‌లో ప్రొఫైల్ పెట్టుకుని, రూ.50 లక్షల లోన్ ఇస్తామని ఒక వ్యక్తి బాధితుడిని సంప్రదించాడు. రుణ ప్రక్రియ కోసం ముందుగా రూ.10 లక్షలు ఫీజులు, టాక్స్ పేరిట చెల్లించాల్సి ఉంటుందని చెప్పాడు. దానికి నమ్మకం వచ్చిన బాధితుడు దశలవారీగా మొత్తం రూ.7.9 లక్షలు చెల్లించాడు. ఆ తర్వాత కాంటాక్ట్ నిలిపేయడంతో తాను మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం పూర్తి వివరాలు వెల్లడించింది. ఫేక్ ఎన్జీవోలు, తెలియని వ్యక్తుల ప్రలోభాలకు లోనవ్వొద్దని స్పష్టంగా హెచ్చరించింది. ముఖ్యంగా సెలబ్రిటీ డీపీలు, ఆకర్షణీయమైన ప్రొఫైల్‌లు పెట్టి చేసే కాల్స్‌ను ప్రజలు విశ్వసించవద్దని సూచించింది. అసలు లోన్ ప్రక్రియలో ముందస్తు డబ్బు చెల్లింపు అధికారికంగా ఉండదని పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లు మానసిక ఒత్తిడి, తక్షణ సహాయం అనే మోసపూరిత భావనను కలిగించి తక్షణ నిర్ణయాలు తీసుకునేలా చూస్తారని అధికారుల హెచ్చరిక. ధృవీకరించిన బ్యాంకులు, నమోదు చేసిన ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ల ద్వారానే లోన్ కోరాలని సూచించారు. ఫేక్ ఎన్జీవో పేర్లు, పెద్ద పెద్ద హామీలతో చేసే కాల్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే స్పందించాలి. డయల్ 1930 లేదా ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారుల పిలుపు. ఆలస్యమైతే డబ్బు ట్రేస్ చేసే అవకాశాలు తగ్గిపోతాయని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉంటేనే ఈ తరహా మోసాలకు చెక్ పడుతుందని పోలీసులు స్పష్టం చేశారు.

# ములుగు ప్రాజెక్టులపై వేగవంత చర్యలకు ఆదేశాలు




సమీక్షలో పాల్గొన్న మంత్రులు పెండింగ్ పనులపై దృష్టి గోదావరి రిటైనింగ్ వాల్ ప్రాధాన్యం ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన సూచనలు సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేకంగా హాజరయ్యారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై సమగ్ర చర్చ జరిగింది. ములుగు జిల్లాలో సాగునీటి సదుపాయాలను మెరుగుపరచడంపై మంత్రి సీతక్క ప్రత్యేకంగా దృష్టి సారించారు. రైతులకు నీటి అందుబాటు సక్రమంగా ఉండేలా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గోదావరి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఎక్కువ కాలంగా నిలిచిపోవడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క సమీక్షలో వివరించారు. వరదల సమయంలో గ్రామాలు రక్షితంగా ఉండేందుకు ఈ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రాజెక్ట్ పనులను ఆలస్యంలేకుండా ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టంగా ఆదేశించారు. ప్రభుత్వ ప్రయోజనకర పథకాలు భూమిపై కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ములుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్ట్ లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి అయినా పనులు పూర్తి చేయాలని చెప్పారు.ఇజినీరింగ్ అధికారులు అన్ని ప్రాజెక్టులపై గ్రామాల వారీగా నివేదికలు తయారు చేసి సమర్పించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. ఏ పనిలో ఎక్కడ నిలిచిపోయిందో స్పష్టమైన అంచనా ఇవ్వాలని చెప్పారు. మంత్రులు సీతక్క మరియు ఉత్తంకుమార్ రెడ్డి ఇద్దరూ కలిసి పనుల ప్రగతిని సమీక్షించడంపై అధికారులు స్పందన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలకు నీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం ద్వారా ములుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులపై స్పష్టమైన కార్యాచరణ దిశ వెల్లడైంది. ప్రభుత్వ సంకల్పం ప్రాజెక్టు పనుల ద్వారా గ్రామస్థాయికి చేరేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

# బూత్ స్థాయి సమన్వయం ప్రారంభం



- ప్రచారం ఇంటింటికీ చేర్చే పిలుపు...
- ప్రతి కార్యకర్త ఒక నాయకుడిలా పనిచేయాలి...
- యువత, మహిళల పాత్ర కీలకం...
- కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సమగ్ర వ్యూహం...

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్, పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రాంతీయ నాయకులు విస్తృతంగా హాజరయ్యారు. భారీగా హాజరైన బూత్ కమిటీ ప్రతినిధులను ఉద్దేశించి నేతలు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతి బూత్‌ను పార్టీ శక్తి కేంద్రంగా మార్చాలని, ఇంటింటికి చేరి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఓటర్లతో నేరుగా మాట్లాడే విధానం విజయానికి దారితీస్తుందని నేతలు అన్నది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పింఛన్లు, విద్యా సాయం, మహిళా అభివృద్ధి చర్యలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడానికి పథకాల అమలు వివరాలు సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పే విధానంపై దృష్టి పెట్టాలని చెప్పారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు వేడెక్కుతున్న వాతావరణం



బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత బరిలో కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్, చెక్కు అందజేత కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ సమాయత్తం బీజేపీ అభ్యర్థి ప్రకటన ఇంకా నిలిపివేత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల రాజకీయ వేడి క్రమంగా పెరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు బీ ఫామ్ అందజేశారు. పార్టీ తరపున ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యయం కోసం రూ. 40 లక్షల చెక్కును ప్రత్యక్షంగా అందించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మహిళా శక్తి, స్థానిక అభ్యర్థులపై నమ్మకం వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మాగంటి సునీతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్ వంటి కీలక నేతలు హాజరై అభ్యర్థికి మద్దతు పలికారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహ వాతావరణం నెలకొంది. ఇక కాంగ్రెస్ పార్టీలోనూ సమీకరణలు వేగంగా జరిగాయి. నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత జూబ్లీహిల్స్‌లో ప్రచార బాట మొదలైంది. యువతను ఆకట్టుకునేలా నవీన్ వ్యూహరచనలో నిమగ్నమయ్యారు. బీజేపీ ఇంకా తన అభ్యర్థి పేరును ప్రకటించలేదు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడు పార్టీల మధ్య త్రికోణ పోటీ ఆసక్తిని రేపుతోంది.జూబ్లీహిల్స్‌లో నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ప్రస్తుత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉప ఎన్నిక తప్పనిసరి అయింది. స్థానికంగా సానుభూతి వాతావరణం ఉన్నా రాజకీయ సమీకరణలు ఎలా మలుపు తిరుగుతాయో చూడాలి.మాగంటి సునీత తన ప్రచారాన్ని త్వరలోనే ప్రారంభించనున్నారు. కేసీఆర్ నుండి లభించిన ప్రత్యక్ష బలం బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఇక కాంగ్రెస్, బీజేపీ ప్రచార రంగంలో ఎలాంటి ప్రయత్నాలు చేస్తాయో ఆసక్తిగా మారింది.

# ఇండోర్‌లో కెమికల్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం



- పెద్ద ఎత్తున ఆస్తి నష్టం...
- అదృష్టవశాత్తు ఎవరికి ప్రాణహాని లేదు...

ప్రమాదానికి గల అసలు కారణంపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు.ఇండోర్: మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లోని ఒక కెమికల్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లో మంగళవారం తెల్లవారుఝామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్ పరిసరాల్లో అకస్మాత్తుగా మంటలు ఎగసిపడటంతో దట్టమైన పొగ వ్యాపించింది. అక్కడి కార్మికులు, స్థానికులు ఆందోళన చెంది వెంటనే పోలీసులకు, ఫైరుసిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక దళం సత్వర చర్య తీసుకుని అనేక ఫైరింజన్‌లను వినియోగించి మంటలను అదుపులోకి తెచ్చింది. అగ్నికీలలు పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో ప్లాంట్‌లోని పరికరాలు, నిల్వ ఉంచిన కెమికల్ పదార్థాలు కాలిపోయాయి. ప్రాణ నష్టం జరగకపోవడం ఊరట కలిగించిందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా, లేక కెమికల్ రియాక్షన్ వల్ల మంటలు చెలరేగాయా అన్న కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్న అంశంపై కూడా పరిశీలన జరుగుతోంది.

# తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలే



వాతావరణ శాఖ హెచ్చరిక రాష్ట్రంలో మళ్ళీ వర్షాల దోరణి కొనసాగనుంది. నైరుతి రుతుపవనాలు పూర్తిగా ఉపసంహరణ దశలోకి వెళ్లేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఈశాన్య రుతుపవనాల ప్రారంభం దాదాపుగా ఖాయమని తెలిపింది. ఈ మార్పుల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వర్షాల ప్రభావం కనిపించనుందని సూచించింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు దూసుకురావచ్చని హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు, పంటచేలు లో ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశముందని తెలిపింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరంలేకుండా బయట తిరగవద్దని వాతావరణశాఖ హెచ్చరించింది. గడచిన 24 గంటల్లో ములుగు, భూపాలపల్లి, హన్మకొండ, మహబూబ్‌నగర్, కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని నివేదికలు వెల్లడించాయి. కొన్ని మండలాల్లో ఒక్కసారిగా కుండపోతలా వర్షం పడటంతో రహదారులు జలమయం అయ్యాయి. రుతుపవన మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు కూడా తగ్గే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. తెల్లవారుజామున చల్లని గాలులు వీస్తాయని, సాయంత్రాలు కూడా చల్లగా ఉండే అవకాశముందని తెలిపింది.

## సుజాతనగర్ సీతంపేట బంజారా రహదారి ప్రమాదకరంగా మారింది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14 (మన వార్త ప్రతినిధి)** సీతంపేట బంజారా గ్రామపంచాయతీ పరిధిలోని సుజాతనగర్ నుండి సీతంపేట బంజారా వైపు వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి పక్కన రోడ్డు భాగం తీవ్రంగా దెబ్బతింది. రోడ్డు పొంగిపోయి ప్రమాదకర స్థితికి చేరుకోవడంతో వాహనదారులు, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఈ మార్గం ద్వారా వందలాది వాహనాలు, బైక్‌లు, ఆటోలు ప్రయాణిస్తుండటంతో ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో లైట్లు తక్కువగా ఉండటం, రహదారి పక్కన హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదం మరింత ముప్పుగా మారిందని వారు పేర్కొన్నారు. అటుగా వెళుతున్న ఆటో డ్రైవర్లు ఈ పరిస్థితిని గమనించి కొత్తగూడెం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్యకు తెలియజేశారు. ఆయన ద్వారా ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మరమ్మతులు తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు చిట్లూరి సుధీర్ కుమార్, రాములు అలాగే స్థానిక గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు. రహదారి పరిస్థితిని వెంటనే సరిచేయకపోతే పెద్ద ప్రమాదాలు జరగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్డు మరమ్మతులకు అవసరమైన నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని స్థానికులు జిల్లా అధికారులు, పంచాయతీ అధికారులు, రోడ్లు మరియు భవనాల శాఖ (•sY ) అధికారులను కోరుతున్నారు. “ఈ రోడ్డు మా జీవిత రహదారి లాంటిది. ప్రతిరోజూ ఈ దారిన వెళ్లక తప్పదు. కానీ ఇప్పుడు ఇది ప్రాణాపాయం అయిపోయింది,” అని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల విజ్ఞప్తికి అధికారులు వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటారని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## బీజేపీ నాయకులపై పోలీస్ లకు పిర్యాదు...

**జమ్మికుంట, అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకులపై టీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు.అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు లు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్ రెడ్డిపై అర్థరహిత ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ప్రజల కోసం పాటుపడుతుంటే ప్రజలు ఆదరిస్తున్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో చిలుముల రామస్వామి, ఎండి జానీ, మొలుగూరి వసంత్, మంద రాజేష్, జె కే, పొనగంటి శ్రీధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**-వైద్యాధికారి డాక్టర్ వరుణ...**

**జమ్మికుంట, అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి):** సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ వరుణ అన్నారు. జిల్లా పాలనాధికారి, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలం వావిలాల గ్రామంలోని రైతు వేదికలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు మంగళవారం సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. జమ్మికుంట మండల పరిధిలోని ఉద్యోగులు,ఐసిడిఎస్ ఉద్యోగులు, యువకులు, పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రజలకు, మరియు వివిధ విభాగాల సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ వరుణ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.,కార్డియో పల్మనరీ రీసస్టి టేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు లేదా ఇతర అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఈఓ అర్చన, హెల్త్ సూపర్వైజర్ సదానందం,నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్ట్ రాజశ్రీధర్ రావు, ఏఎన్ఎం రమ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, యూత్ మెంబర్లు, ఆశ కార్యకర్తలు, వివిధ విభాగాల సిబ్బంది, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు స్వర్ణ భారతి విద్యార్థులు ఎంపిక

**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మన వార్త ప్రతినిధి), అక్టోబర్ 14:** మండల పరిధిలోని స్వర్ణ భారతి హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నరసరావుపేట, పల్నాడు జిల్లాలో నిర్వహించిన 11వ జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు రెండో స్థానం లభించింది.పోటీల్లో ప్రతిభ కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వర్ణ భారతి హై స్కూల్ విద్యార్థులు ప్రేమ్ చంద్, సంకేత్, నిరంజన్ లు ఇండో నేపాల్ టోర్నమెంట్ లో దేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శైలజ గారు తెలిపారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “మా పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నాం. విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం మా గర్వకారణం” అని పేర్కొన్నారు. తదుపరి విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాహుల్, పి.ఇ.టి ఫణి కుమార్, తల్లిదండ్రులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఎర్రశేఖర్ పై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన బీసీ సమాజ్

**–బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్...**



**దేవరకద్ర,అక్టోబర్14(మన వార్త ప్రతినిధి)** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖరు తిరిగి కాంగ్రెస్ లోకి తీసుకుంటున్నారన్న సమాచారం పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలలో తీవ్రంగా ఖండించారు.ఫ్యాక్షనిస్ట్ అంటూ సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడిని చంపిన వ్యక్తి అని సంచులు మోసే వాళ్లు మా పార్టీకి అక్కరలేదంటూ రకరకాల అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీలో చాలామంది రెడ్డిలు మాత్రమే ఫ్యాక్షనిస్టులు ఉన్నారని వారు రాయలసీమ ప్రాంతంలో చూశామని తెలంగాణలో ఇటువంటి సంస్కృతికి తావు లేదని కానీ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.3 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఎర్ర శేఖర్ ను ఇలాంటి దుర్భాషలవడం తగదని రాజకీయాలను రాజకీయంగా చూసుకోవాలని కానీ వ్యక్తిగత విషయాలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉందని కోర్టులు, చట్టాలు తమ పని తాము చేస్తాయని ఆయన అన్నారు. బీసీల ఎదుగుదలను చూడలేని అగ్రవర్ణ ఎమ్మెల్యే , భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీ అవుతాడని భయంతో ఇలా మాట్లాడుతున్నాడని ఈరోజు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ భావజాల వ్యాప్తి బలంగా ఉన్నందున రేపు జరగబోవు ఏ ఎన్నికలైనా బీసీలే గెలవడం ఖాయమని శ్రీనివాస్ సాగర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక్కడి సొంతం కాదని అధిష్టానం అన్ని రకాలుగా ఆలోచించే సరైన నిర్ణయం తీసుకుంటుందని మీరు ముందే భయపడి ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడుతుంటే బీసీ సమాజం చూస్తూ ఊరుకునే పరిస్థితులో లేదని సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతామని భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి మాటలు, భాషను ఉపయోగిస్తే బీసీ సమాజం మొత్తం నిన్ను రాజకీయంగా ఎదుగుదల లేకుండా చేస్తామన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గం: గద్దల రమేష్‌కు అభినందనలు తెలిపిన కోనేరు సత్యనారాయణ



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మన వార్త ప్రతినిధి), అక్టోబర్ 14:** పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ఇటీవల టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అభినందనలు తెలిపారు. సందర్భంగా పాల్వంచలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల రంగారావు, కొమ్మూరు విజయ్, కిషోర్, బాలు నాయక్, దండోరా శ్రీను, మాజీ కౌన్సిలర్ మసూద్, మాజీ సర్పంచ్ భగవత్ సింగ్, ఐకే సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ హాస్టల్ వర్కర్ల సమ్మెకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 14, (మన వార్త ప్రతినిధి).** గత 33 రోజులుగా జరుగుతున్న గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ నిరవధిక సమ్మెకు భద్రాచలం మండల బీ.ఆర్.ఎస్. పార్టీ కమిటీ పూర్తిగా మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ, “ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క వర్గమయినా సంతోషంగా లేదు. ఉద్యోగ భద్రత, ఉద్యోగుల కుటుంబాలకు సహాయం, వారికి న్యాయం కావాలన్న డిమాండ్లకు ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం” అని తెలిపారు. సమ్మె చేస్తున్న కార్మికులు గురించిన న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సహా ప్రాంత నాయకులకు కార్మికుల సమస్యలు వివరించి, చట్టసభల్లో మద్దతుగా మాట్లాడేలా విన్నవించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, బాబి, కొల్లిపాక శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు ఐడిఎస్ఎంటి లబ్ధిదారుల పిర్యాదు



**–ఎట్టి పరితిస్థిలో ప్లాట్లను వదులుకోమని నినాదాలు...**

**జహీరాబాద్, అక్టోబర్ 14 (మన వార్త):** తమ ప్లాట్లు తమకు ఇప్పించి న్యాయం చెయ్యాలని బిఆర్ఎస్ జహీరాబాద్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్ గుప్తా తో కలిసి స్థానిక ఐడిఎస్ఎంటి ప్లాట్ల లబ్ధిదారులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నినాదాలు చేశారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది ఐడిఎస్ఎంటి కాలనీ పేరుతో 158 సర్వే నంబర్ లో ప్లాట్లను వేసి విక్రయించిన వెంచర్లో ఈడబ్ల్యుఎస్ కేటగిరి కింద ప్రభుత్వ నిర్దేశించిన రుసుము చెల్లించే గత 20 సంవత్సరాల క్రితం ప్లాట్లను కొన్నామని, అట్టి స్థలంలో ఓ వ్యక్తి 158 లో సర్వే నంబర్ లో తనకు 10 ఎకరముల భూమి ఉందని చెపుతూ మా ప్లాట్లలో తాము కట్టుకున్న ఇండ్లను, ప్రభుత్వం వేసిన రోడ్లను, మురికి కాలువలను, నీటి పైపులను ధ్వంసం చేయించాడని కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు. ఈ విషయంలో ప్లాట్ల లబ్ధిదారులకు మద్దతుగా, వారి ప్లాట్లు వారికి ఇప్పించాలని జహీరాబాద్ పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్, నాయకులు వెంకటేశం, గుప్తా, నరసింహారెడ్డి, వెంకట్ సాగర్ లు ప్లాట్ల లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్లాట్ల లబ్ధిదారులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో మా ప్లాట్లను వదులుకోబోమని అన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత...



**జమ్మికుంట,అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి):** బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.చిన్నతనంలో తమతో పాటు చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో మృత్యువాత పడటంతో స్నేహితులంతా కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇల్లందకుంట మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన రామంచ సుక్కయ్య అనే యువకుడు గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇల్లందకుంట హైస్కూల్లో 1990-91 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులంతా కలిసి మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో రూ 15 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మిలీనియం 1999-2000 బ్యాచ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ గ్లాస్ లు వితరణ



**గంభీరావుపేట అక్టోబర్ 14 మన వార్త ప్రతినిధి.** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో మిలీనియం (1999- 2000) పదవ తరగతి, బ్యాచ్ వారు, మంగళవారం రోజుగంభీరావుపేట.లోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు, మిలీనియం బ్యాచ్ వారుచదువు చెప్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగింది.సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులము మా వంతు చిరు కానుకగా ఆరో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు 14000 రూపాయలు విలువగల గ్లాసులను విద్యార్థినీ విద్యార్థులకు రాగి జావా సేవించడం కోసం 560 స్టీల్ గ్లాస్ లు స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు మా మిలీనియం సభ్యుల చేతుల స్టీల్ క్లాసులు మీదుగా అందించటం జరిగింది. ఈకార్యక్రమంలో మిలీనియం తరపున చిట్టంపల్లి. రాజు . చల్ల. రాజు , గరిగంటి. సతీష్, సాంబారీ.లక్ష్మీనారాయణ, చేపూరి.బాలకృష్ణ మరియు మిలీనియం సభ్యులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు...

**-విద్యాబోధనలో ఇబ్బందులు కలగకుండా చూడాలి...**
**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి..ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి** బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు , విద్యాబోధనలో ఇబ్బందులు కలగకుండా చూడాలని




రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యకు సంబంధించి మంగళవారం రోజు హైదరాబాదు నుంచి రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి మంగళవారం రోజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎలాంటి కారణాలతో...ఆయా విద్యార్థులకు విద్యా బోధనలో ఆటంకాలు కలిగించవద్దని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు , బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజ మాన్యాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. బడుగు , బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన మౌలిక వసతులతో కూడిన విద్యా బోధనను అందించాలన్నారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు , షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని విద్యార్థులకు అందిస్తున్న బోధన , ఆరోగ్యం , మెనూ ప్రకారం భోజనం , ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , స్థానిక సంస్థల అధినం కలెక్టర్ భాస్కరరావు , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి భాస్కరరావు , షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సాహితి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి...

**-తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**
**-ఎంపీడీఓ కార్యాలయంలో పోషణ్ అభినయ్...**
**-పల్లె దావకాన ఆకస్మికతనికి..ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించాలి...**
**-మండల సర్వేయర్ కు మెమో జారీ.. ఎంఎల్ హెచ్ పి కి షోకాజ్ నోటీసులు జారీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి** భూ భారతి రెవిన్యూ




సదస్సులో వచ్చిన దరఖాస్తులను , క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజు బీబీనగర్ మండల తహసీల్దార్ కార్యాలయానికి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. కార్యాలయంకి వచ్చిన దరఖాస్తుదారులను ఎందుకు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. జనన , మరణాల , ధృవీకరణ పత్రాలు , కుల , ఆదాయ ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి , వేగంగా క్లియర్ చేయాలి అన్నారు. సాదా బైనామ పరిష్కరానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ భూముల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించలన్నారు. బీబీనగర్ మండలం సర్వేయర్ మోమో జారీ చేసిన కలెక్టర్..మండలంలో సర్వే కోసం దరఖాస్తులు ఎక్కువగా ఉ ఒడటం, సర్వే చేయడానికి, ఎక్కువ సమయం తీసుకోవడం,సర్వే చేసినవాటిలో ఎక్కువ రిజెక్ట్ చేయడం వంటివి తన దృష్టికి రావడం తో మెమో జారీ చేయమని అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్. అనంతరం పోషన్ అభియాన్ లో భాగంగా బీబీనగర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో పోషణమాసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించాలని ఉద్దేశంతో పోషణమాంసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గర్భిణి స్త్రీ లు మంచి పౌష్టికాహారం తీసుకోవడం , రోజు యోగ , ధ్యానం చేయడం వల్ల తో సార్ నా ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. దానివల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి అంగన్వాడీ సెంటర్ కి రోజు గర్భిణి స్త్రీ లువచ్చి సెంటర్ లో ఇచ్చే బలమైన ఆహారం తీసుకోవాలి. మీకు పిల్లలు పుట్టిన తర్వాత కూడా పిల్లలకు ఇచ్చే బాలామృతం తినిపించడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి అంగన్ వాడి సెంటర్ లలో కనీసం 20 మంది పిల్లలు ఉండేలా చూడాలి. అంగన్వాడీ సెంటర్ పరిధిలో ఉండే ప్రతి చిన్నారి మన అంగన్వాడీలోకి వచ్చేలా చూడాలన్నారు. అనంతరం ఏం ఎల్ ఎచ్ పి కి షోకాజ్ నోటీస్ జారీ జిల్లా కలెక్టర్.బీబీనగర్ మండలం గూడూరు పల్లె దవాఖానని ఆకస్మికలో భాగంగా తాళం వేసి ఉండటంతో ఎం ఎల్ ఎచ్ పి కి షోకాజ్ నోటీసు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ భవనం సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14( మనవార్త ప్రతినిధి):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం క్యాంపస్ లో ఉన్న 100 మంది విద్యార్థులకు నిర్మించబడిన హాస్టల్ భవనంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ సందర్శించారు.ఈ హాస్టల్ భవనం ను ఉపయోగించుకొనుటకు అవకాశాలను




పరిశీలించి, ప్రతిపాదనలు సమర్పించాలని బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్ అధికారులను ఆదేశించడం జరిగినది. అదే విధంగా వాటి కనుగుణంగా ఇంజనీరింగ్ విభాగం వారు అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం ను కూడా పరిశీలించి అక్కడి భవనంలను వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా ప్రపోజల్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరగతి గదిలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారి నోట్ బుక్స్ ను పరిశీలించారు. పాఠశాలకు కావలసిన చిన్న చిన్న మరమ్మత్తులను స్కూల్ గ్రాంటు ను వినియోగించుకొని చేయించు కోవాలని, పాఠశాల పరిశుభ్రతను మొక్కల పెంపకాన్ని యాప్స్ స్వచ్ఛ మిత్రలతో ఎప్పటికప్పుడు చేయించాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు.అదేవిధంగా ఉన్నత పాఠశాల యొక్క స్థలమునకు సంబంధించిన హద్దులను నిర్ధారించి పెన్సింగ్ ఏర్పాటు చేసేలా చూడాలని కొత్తగూడెం తాసిల్దార్ కి సూచించారు. ఈ సందర్భనలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి శ్రీలత , బీసీ గురుకుల ఆర్సీఓ రాంబాబు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, టీజీవీడీసీ ఇంజనీర్లు చారి, రాజగోపాల్ ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపది తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి ఆలయములో పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవం



**దుమ్ముగూడెం, అక్టోబర్ 14,( మన వార్త ప్రతినిధి).** భద్రాచలం సమీపంలోని ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన పర్ణశాల గ్రామంలోని శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం పునర్వసు నక్షత్ర సందర్భంలో పురోహితుల సమక్షంలో అద్భుతమైన కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది. గోదావరి నదీ తీరంలోని పవిత్ర జలాలను వేద మంత్రోచ్చరణ నడుమ, మంగళ వాయిద్యాల హెూరులో తీర్థ బిందెలలో భక్తిశ్రద్ధలతో ఆలయానికి తీసుకువచ్చారు. తీరాన అర్చకులు గోదావరి తీరంలో పూజలు నిర్వహించి, జలాలను స్వామివారి చెంత ప్రత్యేకంగా సమర్పించారు. అందిన తీర్థాలతో ఉత్సవమూర్తులకు సంప్రదాయబద్ధంగా పంచామృతాభిషేకం, తిరుమంజనం నిర్వహించగా, ప్రత్యేకంగా పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, మాంగల్య ధారణ ఘట్టములు జరపబడ్డాయి. అనంతరం కళ్యాణ తలంబ్రాలు ఘట్టములు, స్వామివారికి సాంప్రదాయ బద్ధంగా మహిళలు, పురుషులు, సేవకులు కలిసి నిర్వహించారు. భక్తులు తరలి వచ్చిన వైభవం ఈ దివ్య కళ్యాణోత్సవాన్ని ఎన్నో భక్తులు, అధిక సంఖ్యలో వీక్షించగా, స్వామివారి కల్యాణ అక్షతలు భక్తుల శిరసునకు ధరింపజేశారు. ఆలయ ప్రత్యేక ప్రసాదంగా, గోదావరి తీర్థంతో, పంచామృత అలంకరణతోను ఉపచారాలు అందించారు. కళ్యాణ ఉభయ దారులు కళ్యాణ రుసుము చెల్లించి కార్యక్రమంలో పాల్గొన్నారు. సంప్రదాయ-ఆధ్యాత్మిక నిర్వహణఈ మహోత్సవ ఘట్టములు ఆలయ ఇన్చార్జి శ్రీ అనిల్ కుమార్ పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు భార్గవాచార్యులు, కోటి విష్ణువర్ధనాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు ఆద్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడ్డాయి. నిత్య పూజ కార్యక్రమాలలో పవిత్ర గోదావరి జలాలకు ప్రాధాన్యం కలిగిస్తూ, భద్రాద్రి ఆలయ సంప్రదాయాన్ని ప్రతిరోజూ ఈ విధంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. ఆధ్యాత్మిక పరిమళాలు పర్ణశాల ప్రాంతం రామాయణ ఇతిహాసంలో ప్రత్యేకంగా ప్రస్తావించబడుతుంది. శ్రీరామ చంద్రుడు వనవాస కాలంలో అరుదైన ఘట్టాలకు సాక్షిగా నిలిచినది.

## లింగన్నపేట గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ 14 మంది రైతులతో సాంక్షన్

## కట్టించి కొత్తగా నూతన ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది



**గంభీరావుపేట అక్టోబర్ 14 మనవార్త ప్రతినిధి.**
దాని సుమారు ఇష్టమేంట్ కాస్ట్.6 86 555 సహిమి ప్రొవిజన్ 70 000 ఒక్కొక్కరికి 70000 స్కీమ్ తో 14ఐ70000 ( 9 80 000) నూతనంగా ట్రాన్స్ఫార్మర్ చేయడం జరిగింది సెస్ డైరెక్టర్ నారాయణ రావు చొరవ ఈ నూతన ట్రాన్స్ఫర్ వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది రైతులు నారాయణరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు రైతులకు సెస్ డైరెక్టర్ నారాయణరావు అందుబాటులో ఉండి ఏ పనైనా పూర్తి బాధ్యతగా నేను తీసుకొని రైతులకు నాణ్యతమైన కరెంటు నివ్వడం నా బాధ్యతగా తొందరగా సాంక్షన్ చేయించుకుని రైతుల సమస్యలను తీర్చడం జరిగింది రైతులు నారాయణరావు కి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది

## విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి



**గంభీరావుపేట అక్టోబర్ 14 మనవార్త ప్రతినిధి.**
గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ ఈరోజు గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు.విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని,ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ ,సిబ్బంది ఉన్నారు.

## నియోజకవర్గానికి రూ.10.62కోట్ల ఈజీఎస్ నిధులు



**-కూనంనేని కృషితో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు...**
**-త్వరలో వనులు ప్రారంభించి రహదారుల నమస్యను వరిష్కరిస్తాం ఎమ్మెల్యే కూనంనేని...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం పథకాలలోమంజూరైన నిధులతో నిర్మించిన గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరికొన్ని రహదారులు నిర్మాణ దశల్లో వున్నాయి. ఇటీవల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో నియోజకవర్గానికి మరో రూ.10.62కోట్లు మంజూరయ్యాయి. నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ రాధారుల నిర్మాణంపై ప్రేత్యేక ద్రుష్టి సారించడం జరిగిందని, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి వసతి వంటి సమస్యలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి దశలవారీగా పరిస్కరిస్తున్నామన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యనబైశాతంమేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, తాజాగా విడుదలైన రూ.10.62కోట్లతో మిగిలిన పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్టమన్నారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కూనంనేని తెలిపారు.

## శ్రీ రాముల వారి జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా భద్రగిరి ప్రదక్షిణ

**భద్రాచలం టౌన్, అక్టోబర్ 14. ( మన వార్త ప్రతినిధి).** భద్రాచలంలో శ్రీ భక్త రామదాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో, భక్తుల



సమక్షంలో, శ్రీ రాముల వారి జన్మ నక్షత్రం పునర్వసు పురస్కరించుకొని భద్రగిరి ప్రదక్షిణ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు రామనామ స్మరణలతో మార్మోగాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రామ భక్తులు భక్తి పరాకాష్టతో ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం నీటి సదుపాయం, ప్రసాద వితరణ, అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. పునర్వసు నాడు శ్రీ రాముల వారి ప్రత్యేక అలంకరణ, పుష్పార్చనలు, వేదపారాయణాలు, రామనామ జప యజ్ఞాలు నిర్వహించి భక్తులకు మహత్తర ఆధ్యాత్మికానుభూతి కలిగించారు. తధనంతరం శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణము తిలకించి తరించారు. భక్త రామదాసు ట్రస్ట్ నిర్వాహకులు కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సోనీ కంపెనీ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు అవగాహన సదస్సు....

**-మారుతున్న కాలానుగుణంగా ఫోటోగ్రాఫర్లు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి...**
**-ప్రస్తుత టెక్నాలజీని నేర్చుకొనుటకు ఇలాంటి వర్క్ షాప్లు దోహదపడతాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జగదేవపూర్ ఎక్స్ రోడ్ లో గల చాళుక్య హోటల్ లో హైదరాబాద్ సోనీ కంపెనీ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమక్షంలో జిల్లాలోని 17 మండలాల ఫోటో మరియు వీడియో గ్రాఫర్లకు సోనీ కంపెనీ వారిచే నూతన టెక్నాలజీని తెలుసుకొనుటకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లాలోని 17 మండలాల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు పాల్గొని అవగాహన సదస్సును వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సోనీ కంపెనీ వారు మాట్లాడుతూ మారతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఫోటోగ్రాఫర్ లందరూ వినియోగించుకోవడానికి ఇలాంటి అవగాహన శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అవగాహన శిక్షణ ద్వారా సోనీ కంపెనీ కెమెరాలో వస్తున్న కొత్త కొత్త టెక్నాలజీ ద్వారా కొత్త తరహాలో ఫోటోలను వీడియోలను ఎలా తీయాలనే వివరాలను ఫోటోగ్రాఫర్లకు వివరించారు. అయితే , యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని అనివార్య పరిస్థితులలో అనారోగ్యం పాలై కొంత కాలం వృత్తికి దూరంగా ఉండి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర కమిటీ నేతృత్వంలో ప్రతి మనిషికి 12,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కమిటీ సమక్షంలో రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా సోనీ కంపెనీ వారి (వర్క్ షాప్) సందస్సు నిర్వహించిన సభ్యులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. అలాగే ప్రతి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో మెమొంటోళ్ళతో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ కోశాధికారి భీమడి మాధవరెడ్డి , రాష్ట్ర నాయకులు యమల రెడ్డి , చిలువేరు ప్రవీణ్ , యెషాల శారద , జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి , జిల్లా కోశాధికారి తునికి దశరథ , జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్ , జిల్లా గౌరవ సలహాదారులు వల్లంశెట్టి సతీష్ , భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి కోయ నర్సింగరావు , కోశాధికారి నాగు నరేష్ తోపాటు మిగతా 16 మండలాల పిఎస్టీలు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులు తదితరులు పాల్గొని సోనీ కంపెనీ వారు నిర్వహించిన వర్క్ షాప్ ను తిలకించారు.




## బాక్సింగ్ లో జాతీయ స్థాయికి ఎంపికైన ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి)** కొత్తగూడెం అక్టోబర్ 14 హన్మకొండలోని జె.ఎన్.ఎస్. బాక్సింగ్ స్టేడియంలో అక్టోబర్ 11 నుండి 12, 2025 వరకు జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్.ఐ. ఎస్ జి ఎఫ్ ) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ అంతర్-జిల్లా ఛాంపియన్‌షిప్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన బాక్సర్లు విశేష ప్రతిభ కనబరిచి విజయఎతాకం ఎగురవేశారు.కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ ఎన్ ఐ లో శిక్షణ పొందిన మట్టపర్తి రమేష్ కుమార్తె మట్టపర్తి మానస తర్ఫీధునిలో పాల్గొన్న బాక్సర్లు ఈ పోటీల్లో మొత్తం 2 స్వర్ణ, 2 రజత, 1 కాంస్య పతకాలు సాధించి జిల్లా కీర్తి పెంచారు.స్వర్ణ పతకాలు గోల్డ్ మెడల్స్ బి. జహ్నావి (57-60 కిలోల విభాగం) పి. కైతి భువనశ్రీ (60-63 కిలోల విభాగం)రజత పతకాలు (సిల్వర్ మెడల్స్ ):బి. రూప (52-54 కిలోల విభాగం)కె. సానియా (63-66 కిలోల విభాగం)కాంస్య పతకం (బ్రోంజ్ మెడల్ ):టీ. హసిని (46-48 కిలోల విభాగం)ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాబోయే జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ. బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారు. జాతీయ పోటీలు అరుణాచల్ ప్రదేశ్‌లో అక్టోబర్ 28 నుండి నవంబర్ 3, 2025 వరకు నిర్వహించబడనున్నాయి.ఈ సందర్భంగా కోచ్ మట్టపర్తి మానస శ్రీను మాట్లాడుతూతమ శిక్షణలో ఉన్న ఆటగాళ్లు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం. జాతీయ స్థాయిలో కూడా వారు రాష్ట్రానికి ప్రతిష్ఠ తీసుకురావాలని ఆశిస్తున్నాను అని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన క్రీడా కార్యాలయ అధికారి పరంధామారెడ్డి , జిల్లా ఎస్.జి.ఎఫ్.ఐ. సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్ గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. అలాగే క్రీడాకారులకు శిక్షణ అందించిన మానస శ్రీను ని కూడా వారు ప్రశంసించారు.



## బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి



**మునగాల అక్టోబర్ 14(మన వార్త ప్రతినిధి)**
దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి అని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మునగాలలో ఒక పత్రిక ప్రకటనలు ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో బాణాసంచా విక్రయాల సమయంలో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సామాగ్రి భద్రపరిచిన గోడౌన్లు, దుకాణాల వద్ద భద్రత ప్రమాణాలు పాటించాలని దుకాణాదారులకు సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలి. ఒక్కో దుకాణానికి 5 నుంచి 10 అడుగుల దూరం పాటించాలి. పరిమితికి మించి మందుగుండ సామగ్రి నిల్వ ఉంచరాదు.అనుమతులు లేకపోయినా.. నిబంధనలు పాటించకపోయినా చర్యలు తప్పవు' అని హెచ్చరించారు.ముఖ్యంగా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలన్నారు. తారాజువ్వల్లాంటి టపాసులను గడ్డివాములు, గుడిసె లు, పెట్రోలు బంకుల వద్ద కాల్చరాదని, విద్యుత్ తీగలు, చెట్ల కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుందన్నారు.బాణాసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు.

## కమ్మేసిన మంచు దుప్పటి..



**మునగాల అక్టోబర్ 14(మన వార్త ప్రతినిధి)**
మునగాల మండలంలోని గ్రామాలను మంచు దుప్పటి కమ్మేసింది.మంగళవారం ఉదయం 8 గంటలకు వరకు కూడా పొగ మంచు వీడకపోవడంతో హైవేపై వాహనదారులు ఇబ్బంది పడ్డారు.వాహనాలకు లైట్లు వేసుకొని వెళ్లారు.పంట చేలపై విపరీతంగా మంచు కురవడంతో ఆహ్లాదకరంగా కనిపించాయి.మంచు కారణంగా చలి తీవ్రత పెరిగి ప్రజలు అవస్థలు పడ్డారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# గేదె దూడ కు చేప చర్మంతో గ్రాఫ్టింగ్...



**కోదాడ అక్టోబర్ 14(మన వార్త ప్రతినిధి)**
కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో డాక్టర్ పెంటయ్య, జిల్లాలోనే తొలిసారి గేదె దూడకు చేప చర్మంతో గాఫ్ఫింగ్ చేసి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. కోదాడ కు చెందిన రైతు తిరుమల వెంకయ్య కు చెందిన గేదె దూడకు ఆటో తగిలి కాలికి గాయమై చర్మం ఊడిపోయింది. చికిత్స కోసం మంగళవారం వైద్యశాలకు తీసుకురాగా,డాక్టర్ పెంటయ్య ఈ అరుదైన చికిత్స చేసి దూడ ప్రాణాలను కాపాడారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని వినియోగించుకోండి

**(శ్రీరంగాపురం అక్టోబర్ 14 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పశువులు మరియు మూడు నెలలు దాటిన దూడలకు ఉచిత గాలికుంటు వ్యాధికి నిరోధక టీకాల క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని,పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలని,ఈ టీకాలు వేయించడం వల్ల పశువులకు వ్యాధి సోకడం జరగదని,అలాగే పశువులలో ఉత్పాదక శక్తి,పునరుత్పత్తి సామర్థ్యం కుంటు పడకుండా ఉంటుందని వారు తెలిపారు.

## కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నేడు పర్యావరణ ఉత్పత్తుల వర్క్ షాప్




**కోదాడ అక్టోబర్ 14(మన వార్త ప్రతినిధి)**
కోదాడ లోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నేడు బుధవారం పర్యావరణ ఉత్పత్తుల కార్యశాల నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ పార్క్, కేఆర్ఆర్ కళాశాల అర్థశాస్త్ర విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. స్వదేశీ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసే ఈ కార్యశాలలో విద్యార్థులు, ఇతరులు పర్యావరణ హిత ప్రదర్శనలు చేపట్టవచ్చని ఆమె తెలిపారు.

## హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాలతో మృతిని కుటుంబాలకు బియ్యం పంపిణీ



**కమలాపూర్ అక్టోబర్ 14 మన వార్త ప్రతినిధి**
హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితలప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కమలాపూర్ లోని జక్కు బాలగౌడ్ మరణించగా అతని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వితరణగా ఇచ్చారు అదేవిధంగా మరిపెల్లి గ్రామానికి చెందిన కీసర రాములు ముదిరాజ్ మరణించగా వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ సందర్భంగా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి మాట్లాడుతూ కష్టకాలంలో ఎవరు ఉన్నా ఆదుకునే మంచి మనసు ఉన్న నాయకుడు ప్రణవ్ బాబు అని ఒడితల రాజేశ్వరరావు వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాజకీయాల్లో కి వచ్చిన ప్రణవ్ బాబు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక విధాలుగా సహాయం చేయటం జరిగిందని నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఏ కష్టాలు వచ్చినా కూడా ఏ సమయంలోనైనా తన తలుపు తడితే సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షుడు పోడేటి బిక్షపతి ఆకునూరి సాంబయ్య మరిపెల్లి కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ చంద్రమౌళి గూడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ మార్కా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా




**మునగాల అక్టోబర్ 14 (మన వార్త ప్రతినిధి)**
మునగాల మండల కేంద్రం లో న్యూ ప్రజ్ఞా స్కూల్ లో చదువుతున్న బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల లోకి రానివాళ్ళని పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ..మాపేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం ఫిజు బకాయిలు రాక పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను పాఠశాలకు అనుమతించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు చదువులకు దూరమయ్యే దుస్థితి నెలకొన్నది అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పథకంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయిస్తున్న గిరిజనులు...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి)**
త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తాండవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంచినీటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయించవలసిన దుస్థితి నెలకొందని అన్నారు వారానికి ఒక్కసారైనా నల్ల నీరు రావడంలేదని గిరిజన మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి ప్రయోజనం లేదని తాండవాసులు తెలిపారు చిన్న శంకరంపేట మండల పరిధిలోని కామారం గిరిజన తండాలోని పెద్ద తండా లో త్రాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి కోసం వ్యవసాయ బోరు బావులను ఆశ్రయించిన దుస్థితి దాపరించిందని అసహనం వ్యక్తం చేశారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని కూలి పనులను మానుకొని మంచినీటి కోసం గంటల తరబడి వ్యవసాయ బోరుబావుల వద్ద ఉండవలసిన దుస్థితి నెలకొందని అన్నారు. ట్యాంక్ నుండి ఇంటింటికి సరఫరా అయ్యే పైప్లైన్ చెడిపోవడం మూలంగా ఇంటింటికి రావడం లేదన్నారు ఇప్పటి కైనా సంబంధిత అధికారులు ఇంటింటికి నీరు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని తాండావాసులు విజ్ఞప్తి చేశారు, లేకుంటే మంచినీటి కోసం పెద్ద ఎత్తున కాళీ బిందెలతో ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

# జమ్మికుంటలో ఆర్ ఎస్ ఎస్ కవాతు..



**జమ్మికుంట, అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి):**
పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో పదసంచాలన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట ఖండ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి పురవీధుల గుండా స్వయం సేవకులు కవాతు నిర్వహించారు. దారి వెంట ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలకు ప్రజలు పూలతో స్వాగతం పలికి మంగళ హారతులు పట్టారు. ఈ కార్యక్రమ లో ఖండ కార్యవాహ దాసరి రవీందర్, ముఖ్య అతిథి డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రధానవక్త దేవుని మురళి మరియు 200 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు.హిందూ ధర్మ స్థాపనకై పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రపంచ దేశాలలో ముందు ఉందని ప్రజలు కొనియాడారు.

## ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి

**-రాష్ట్ర బందుతో రిజర్వేషన్ వ్యతిరేకుల కళ్ళు తెరిపిస్తా...**
**-బందుకు అఖిలపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాలి...**
**-చిల్కానగర్ బీసి జేఏసీ కమిటీ పిలుపు...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 14, మనవార్త.** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతంగా సమస్త బీసీ



శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని బీసీ జేఏసీ చిల్కా నగర్ కమిటీ పిలుపునిచ్చారు. ఉప్పల్ లో చిల్కా నగర్ నోవా బెంక్వట్ హాల్ లో ఈ బందుకు రాష్ట్రంలోని విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తరువాత మొత్తం 36 మంది సభ్యులతో చిల్కానగర్ బీసీ జేఏసీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జేఏసీ కమిటీలో, పుప్పాల వెంకటేశ్వర్లు, గజ్జెల సత్యరాజ్ గౌడ్, బోడ విద్యాసాగర్, తెలంగాణ సంపత్, అంబటి జగదీష్, దేవసాని బాలచందర్, నేర్ధం భాస్కర్ గౌడ్, గోనే అంజయ్య, కొండోజ అశోక్ చారి,జల్లి మోహన్, రామరాజు యాదవ్, సంఘ స్వామియాదవ్, ఓర్సుశేఖర్, గోనే శ్రీకాంత్, తన్నీరు కొండలరావు, రాగిరి జ్ఞానేశ్వర్, పిట్టల నరేష్, సకినాల ప్రసాద్ నేత, కొయ్యడ ప్రసాద్ నేత, శనిగరం తిరుమలేష్, పలుగుల యాదగిరి, కావలి నరసింహ, బజారు జగన్ గౌడ్, గుర్రాల మల్లేష్, పెండెం నాగరాజు,పల్లె రాజ్ కుమార్ గౌడ్, శివ కోటి, కొంపల్లి రవి, నరసింహ చారి, కొంపల్లి బాలరాజు, సీతారామ చారి, ఆలే నరేందర్, బూర్గుల రమేష్ గౌడ్, పైడిపాల సాయిలు, షామీర్ పేట్ చంద్రయ్య, కొర్ర కృష్ణ నాయక్, డాక్టర్ అశోక్, పుల్లం రవీందర్ ను కమిటీ సభ్యులుగా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పండ్ల కిషన్ గౌడ్, వెంకన్న, బజార్ హేమంత్ గౌడ్,రామగిరి సురేష్,మట్ట రమేష్ గౌడ్, ఏక్కల్ దేవి నర్సింలు,నాగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-డిప్యూటీ సీఎం. భట్టి విక్రమార్క మల్లు...**
**-కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి...**
**-బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూట...**
**-హాజరైన కలెక్టర్ ఎం. హరిత...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -14 (మన వార్త ప్రతినిధి)** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద




ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఎం. హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని స్పష్టం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, వసతులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులకు సంబంధించిన అంశాలు ఉంటాయని యాజమాన్యాలకు తెలపాలని అన్నారు.లిసంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పాఠశాల యాజమాన్యులతో చర్చించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు: కలెక్టర్ ఎం. హరిత జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 7 ఉండగా, 338 మంది చదువుతున్నారని, అలాగే ఎస్టీ విద్యార్థులకు ఒక స్కూల్ ఉండగా 35 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి విద్యాధికారి వినోద్ కుమార్, డీఎస్ సీడీఓ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 14, మనవార్త.**
నాచారం డివిజన్లోని ఈఎస్ఐ హాస్పిటల్ లోపల నుండి చాలాకాలంగా ఉన్న ఓపన్ నాలా పూడిక ఏర్పడి



పూర్తిగా డ్రైనేజీలు రోడ్ల పైకి ప్రవహించడంతో ఈ సమస్య పరిష్కారానికి 90 లక్షల రూపాయల వ్యయంతో భారీ వర్షపు నీటి డ్రైనేజీ నిర్మాణానికి, అలాగే అన్నపూర్ణ కాలనీలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం రమేష్ బాబు, నాచారం డివిజన్ బారాస పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు రామ్ రెడ్డి నగర్ కాలనీ సభ్యులు, అన్నపూర్ణ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ కరాటే పోటీల్లో ప్రవేట్ స్కూల్లో విద్యార్థుల ప్రతిభ ప్రవేట్ స్కూల్లో విద్యార్థులురాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక...

**-ఒకినావా అకాడమి ఫౌండర్ అబ్దుల్ మన్నన్...**

**వేములవాడ, అక్టోబర్ 14 ( మన వార్త ప్రతినిధి )**ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన కరాటే పోటీలలో రాజన్న సిరిసిల్ల ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు.



మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహిస్తున్నాదన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ ను గోదావరిఖని ఆర్సివో క్లబ్ లో ఆదివారం నిర్వహించగా, ఈ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జట్టు నుండి అండర్ -17 విభాగంలో వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ భావివ్య, వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి నిర్మల స్కూల్ కు చెందిన ఘర్షిత్, షఫీక్ బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కిడ్స్ కాన్వెంట్ చెందిన అండర్ -17 విభాగంలో పవన్ రాజ్, అండర్ 14 విభాగంలో అనన్య, వాణి విద్యాలయంకి చెందిన సూర్య ప్రకాష్ సిల్వర్ సాధించినట్టు పేర్కొన్నారు. విజేతలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అజ్మీర్ రాందాస్, జిల్లా ఎస్జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్, కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ దరక్షన్ వసిఫియా, నిర్మల స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ అర్సి, వాణి విద్యాలయం కర్రస్పాండెంట్ అనంతరెడ్డి, అభినందించారు.

## డీసీసీ పీఠం మల్లాడికి దక్కేనా ..!



**-పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్న రామ్ రెడ్డి**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించాలని వినతి**

**వెంకటాపూర్ అక్టోబర్ 14 మన వార్త ప్రతినిధి:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రామంజపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పీఠం దక్కేనా ? అనేది జిల్లాలో చర్చనీ అంశంగా మారింది. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా గుర్తింపు ఉన్న రామ్ రెడ్డికి ఇప్పటివరకు సరైన పదవి దక్కలేదని అతని అభిమానులు ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న తనకు ఈసారి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని రామ్ రెడ్డి పార్టీ అధిష్టానానికి (పరిశీలకునికి) మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఇప్పటివరకు ములుగు జిల్లాలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించగా, జిల్లా అధ్యక్ష పదవి తనకు కేటాయించాలని మల్లాడి రామ్ రెడ్డి కోరుతున్నారు. 1982 నుండి 1986 వరకు ఎన్ఎస్ యు ఐ జిల్లా కమిటీ లో పనిచేశారు. 1986 నుండి 1991 వరకు మండల కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. 1992 నుండి 1994 వరకు పాలంపేట పిఏసిఎస్ డైరెక్టర్గా విధులు నిర్వర్తించారు. 1995 నుండి 2003 వరకు పాలంపేట పిఏసిఎస్ చైర్మన్గా పనిచేశారు. 2003 నుండి 2010 వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 2010 నుండి 2014 వరకు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేశారు. 2015 నుండి భూపాలపల్లి లోక్సభ ఎన్నికల కోఆర్డినేటర్గా పార్టీకి సేవలు అందించారు. 2022 నుండి 2025 వరకు టీపీసీసీ సభ్యునిగా, ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష పాత్రను పోషించాడు. ప్రజా చైతన్య యాత్రలో పాల్గొనడమే కాక ప్రతిపక్ష పార్టీ హెూదాలో ధర్నాలు రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు చురుకుగా పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగేలా చూడాలి...



**-మార్కెట్ చైర్ పర్సన్...**

**జమ్మికుంట, అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి):** రైతులు మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చే పత్తికి మద్దతు ధర కల్పించి వారికి న్యాయం జరిగేలా చూడాలని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం సూచించారు. మంగళవారం చైర్ పర్సన్ స్వప్నా సదానందం,పాలకవర్గం అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ కమిటి, జమ్మికుంట కాటన్ మార్కెట్ కార్యాలయం లో పత్తి వ్యాపారస్థులు, ట్రేడర్లు, అర్తి దారుల తో సమావేశం నిర్వహించారు. రాబోయే ముందస్తు ఖరీఫ్ మార్కెట్ సీజన్ లో వచ్చే పత్తి క్రయావిక్రయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేలా చూడాలని,రైతులు తీసుకొని వచ్చే పత్తికి మంచి గిట్టుబాటు ధరలు లభించాలని, మార్కెట్ యార్డులో ఏ ధర అయితే కేటాయించారో మిల్లు ల వద్ద కూడ అదే ధర ఉండేలా చూడాలని చెప్పారు. ధరలలో వ్యత్యాసం వున్నట్లు మా పాలక వర్గం ద్రుష్టి కి వస్తే మీ పై తగిన చర్యలు తీసుకుంటామని వ్యాపారాస్తులకు తెలిపారు.రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఆరబెట్టి, శుభ్రపరిచి మంచి పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకవస్తే మంచి ధరలు లభిస్తాయని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సీసీఐ మద్దతు ధర రూ 8,110 ఉందని మీరు ముందుగా మండల వ్యవసాయ అధికారి వద్దకి వెళ్ళి మీ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఫోన్ కి ఓటీపీ వచ్చే ఫోన్ నెంబర్ చెప్పి స్లాట్ బుక్ చేసుకోవాలని, లేనిచో మీరు సీసీఐ వారికి పత్తి అమ్ముకోరాదని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ ఛైర్మెన్ సతీష్ రెడ్డి ,పాలక వర్గం సభ్యులు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, అర్తి దారులు, పత్తి ఖరీదు దారులు, ట్రేడర్లు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కాంట్రాక్టర్లు పట్టివేత...

**జమ్మికుంట, అక్టోబర్ 14( మన వార్త ప్రతినిధి):**అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక కాంట్రాక్టర్ల ను పోలీసులు పట్టుకున్నారు. పోలిస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా పట్టణంలోని ఎఫ్ సీఐ వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక కాంట్రాక్టర్ల ను పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వీనవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికీ చెందిన జిల అనీల్ కుమార్, తాళ్లపల్లి నవీన్ లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పవర్ పెట్రోల్ కొట్టించడం వల్ల నిజంగా తేడా వస్తుందా?




ప్రమాణాలు అమలు చేయబడినప్పటి నుంచి పెట్రోల్ నాణ్యత కాస్త మెరుగుపడింది. అయితే పెట్రోల్ బంకుల్లో కనిపించే పవర్ పెట్రోల్ అంతకంటే నాణ్యమైనది గా చెప్పుకోవచ్చు. ఇందులో ఇథనాలు తక్కువగా ఉండి ఆక్టేన్ లెవల్స్ ఎక్కువగా ఉంటాయి. అంటే ఇది మరింత బెటర్ గా ఇంజిన్ లో బర్న్ అవుతుంది. వీటిని లగ్జరీ కార్లు, హై ఎండ్ బైక్స్ కోసం రూపొందిస్తారు. అందుకే దీని ధర కాస్త ఎక్కువ ఉంటుంది. అయితే ఇది నిజంగా బండి పెర్ఫామెన్స్ ను ఇంప్రూవ్ చేస్తుందా? పవర్ పెట్రోల్ వల్ల ఇంజిన్ మరింత క్లీన్ గా ఉంటుందన్న మాట వాస్తవమే. అయితే సాధారణ బైకులు, కార్లకు దీని వల్ల పెద్ద ప్రయోజనం లేదనే చెప్పాలి. ఎందుకంటే.. ప్రీమియం పెట్రోల్ వల్ల ఇంజిన్ కొద్దిగా సున్నితంగా నడుస్తుంది. కొన్ని ఎక్స్ ట్రా క్లీనింగ్ ఏజెంట్లను కలిగి ఉంటుంది. మీరు ప్రతిసారీ ప్రీమియం పెట్రోల్ కొట్టిస్తుంటే ఓకే. కానీ, ఒకసారి మామూలు పెట్రోల్ మరోసారి పవర్ పెట్రోల్ కొట్టించడం వల్ల పెద్దగా లాభం ఉండదు. అయితే ఎక్కువ సీసీ ఇంజిన్లు, ప్రీమియం కార్లుకి ఇది కొంత మేలు చేసేఅవకాశం ఉంది.మీ బండికి ఏ పెట్రోల్ మంచిది?మీ దగ్గర 2020 తర్వాత తయారు చేయబడిన బండి ఉంటే మీరు సాధారణ పెట్రోల్ ను వాడినా నష్టం ఏమీ ఉండదు. ఒకవేళ మీ దగ్గర స్పోర్ట్స్ కారు లేదా వింటేజ్ మోడల్ కారు లేదా బైక్ వంటివి ఉన్నట్టయితే వాటిని మరింత ఎక్కువ కాలం వచ్చేలా పవర్ పెట్రోల్ వాడొచ్చు. పవర్ పెట్రోల్ ఇంజిన్ తుప్పు పట్టకుండా కాపాడుతుంది. పెర్ఫామెన్స్ ను కూడా పెంచుతుంది. కాబట్టి ప్రీమియం వెహికల్స్ ను అది సరిపోతుంది.

## వరుసగా రెండో రోజూ నష్టాలే టాప్ స్టాక్స్ ఇవే..




చైనా-అమెరికా ట్రేడ్ వార్ అంతర్జాతీయ మార్కెట్లలో ఆందోళన కలిగిస్తోంది. చైనాపై డొనాల్డ్ ట్రంప్ వంద శాతం సుంకాలు విధించడంతో అమెరికా మార్కెట్లు కూడా నష్టపోతున్నాయి. ఆ ప్రభావంతో వరుసగా రెండో రోజు కూడా దేశీయ సూచీలు నష్టాలతోనే ముగిశాయి. ఫార్మా, మెటల్, పీఎస్‌యూ బ్యాంకింగ్ రంగాలు నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. సోమవారం ముగింపు (82, 029)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 80 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో దాదాపు 550 పాయింట్లు నష్టపోయి 81, 781 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల నుంచి కోలుకుంది. చివరకు సెన్సెక్స్ 297 పాయింట్ల నష్టంతో 82, 029 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 81 పాయింట్ల నష్టంతో 25, 145 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎమ్‌సీఎక్స్ ఇండియా, సోనా బీఎల్‌డబ్ల్యూ, ఇండియన్ రెన్యుబుల్, 306 వన్ వామ్, మ్యాక్స్ హెల్త్‌కేర్ మొదలైన షేర్లు లాభాలతో ముగిశాయి. టాటా మోటార్స్, డిక్సన్ టెక్నాలజీస్, వోడాఫోన్ ఐడియా, యూనో మిండా, బంధన్ బ్యాంక్ మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 437 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 128 పాయింట్లు దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.80గా ఉంది.

## ఎల్ఐసీ దీపావళి ధమాకా..

### సామాన్యుల కోసం 2 సూపర్ స్కీమ్స్..




దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీపావళి పండుగ సందర్భంగా సామాన్యుల కోసం రెండు కొత్త బీమా పథకాలను ప్రకటించింది. ఈ రెండు పథకాలు పూర్తిగా రిస్క్ లేనివి. స్టాక్ మార్కెట్‌తో లేదా బోనస్‌లతో ఎటువంటి సంబంధం లేకుండా అందుబాటులోకి వచ్చాయి. ఎల్ఐసీ అక్టోబర్ 14న చేసిన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఈ రెండు కొత్త పథకాలు అక్టోబర్ 15 నుండి ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ పథకాలు వేర్వేరు వ్యక్తిగత అవసరాలను తీర్చే విధంగా ఉన్నాయి. ఈ పథకం ముఖ్యంగా తక్కువ ఆదాయ వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని రూపొందించబడింది. ఇది నాన్-పార్టిసిపేటింగ్, నాన్-లింక్డ్ బీమా పథకం. అంటే దీని రాబడి స్టాక్ మార్కెట్‌తో లేదా కంపెనీ బోనస్‌లతో ముడిపడి ఉండదు. దీన్ని ఒక సూక్ష్మ బీమా పథకంగా ప్రారంభించారు. ఆర్థికంగా బలహీన వర్గాలు కూడా సులభంగా బీమా రక్షణ పొందేలా తక్కువ ప్రీమియంలకు, అనుకూలమైన చెల్లింపు ఎంపికలతో ఇది అందుబాటులో ఉంటుంది. బీమా లక్ష్మి అనేది - ప్రారంభించిన మరో కొత్త జీవిత బీమా, పొదుపు పథకం. ఈ ప్లాన్ కూడా మార్కెట్ రిస్క్ లేకుండానే జీవిత బీమా రక్షణతో పాటు, మెచ్యూరిటీ సమయంలో మంచి మొత్తంలో పొదుపు డబ్బును అందిస్తుంది. రెండు కొత్త పథకాల ప్రకటనతో భారత స్టాక్ మార్కెట్‌లోని బలహీనమైన ట్రెండ్‌ను ధిక్కరిస్తూ %బా×జ% షేర్లు పెరిగాయి. షేర్ ధర రూ.904.15 గరిష్ట స్థాయికి చేరుకుంది. మొత్తం ఏడాది పనితీరులో ఎల్ఐసీ షేర్ ధర కాస్త నిరాశపరిచినప్పటికీ గత ఆరు నెలల్లో స్టాక్ ఏకంగా 17శాతం పెరుగుదలను నమోదు చేసింది. సామాన్య ప్రజలకు భద్రత, పొదుపును అందించే ఈ రెండు కొత్త పథకాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## టోకు ద్రవ్యోల్బణం స్వల్ప తగ్గుదల



సెప్టెంబర్‌లో టోకు ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచిక 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా.. గత ఏడాది ఇదే సమయంలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణికి ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా, దుస్తుల తయారీ ధరలు పెరగడమే కారణమని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. టోకు ధరల సూచిక డేటా ప్రకారం.. ఆగస్టులో ఆహార ధరలు 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో 5.22 శాతం తగ్గాయి. అదే కాలంలో కూరగాయల ధరలు కూడా తగ్గాయి. ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్‌లో కూరగాయల ధరలు 24.41 శాతం చేరాయి. ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 2.33 శాతానికి తగ్గింది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ట్రాక్ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల ప్రారంభంలో తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను 5.5 శాతం వద్ద మార్చలేదు. సోమవారం విడుదల చేసిన అధికారిక డేటా ప్రకారం, సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయింది. ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా పరికరాలు, దుస్తుల తయారీ ధరల పెరుగుదల కారణంగా సెప్టెంబర్ 2025 లో టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణి ఉందని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. హెూల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం.. ఆగస్టులో 3.06 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్‌లో ఆహార ధరలు 5.22 శాతం తగ్గాయి. కూరగాయల ధరలు కూడా ఇదే కాలంలో తగ్గాయి. కూరగాయల ధరలు ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే.. సెప్టెంబర్ లో 24.41 శాతం తగ్గాయి. తయారైన ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే.. 2.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ రంగాల్లో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 2.58 శాతంగా నమోదైంది. ఇది అంతకుముందు నెలలో ఇది 3.17 శాతంగా ఉన్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను ఈ నెల ప్రారంభంలో 5.5 శాతం వద్దే యథావిధిగా కొనసాగించింది. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయిందని సోమవారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో గణనీయంగా తగ్గి 1.54 శాతానికి చేరుకుంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఇదే కనిష్టం. అంతకుముందు నెలలో ఇది 2.07 శాతంగా నమోదైంది. కూరగాయలు, పప్పులతో పాటు ఇతర ఆహార పదార్థాల ధరలు అదుపులో ఉండడం ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5.49 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.28 శాతంగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మరుసటి ఆరు నెలల ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బీఐ తగ్గించిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలు, ఖరీఫ్‌లో అధిక సాగు, రిజర్వాయర్లలో భారీగా నీరు ఉండడం, ధాన్యాల బఫర్ స్టాక్ కారణంగా ఆహార ఉత్పత్తులు అదుపులోనే ఉంటాయని అంచనా వేసింది.

# అందరూ పిస్తా తినవచ్చా?



ఆరోగ్యం బాగుండాలి అంటే మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. లేదంటే అనారోగ్య సమస్యలు వచ్చే ఆస్కారం ఉంది. డ్రై ఫ్రూట్స్ వల్ల విటమిన్లు అందుతాయి.కానీ అందులో కొన్ని తినడం వల్ల మాత్రం కొందరికి మేలు జరగదు అంటున్నారు నిపుణులు. ఇక పిస్తా గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. మరి ఈ పిస్తాను ఎవరు తినాలి? ఎవరు తినకూడదు అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. పిస్తా పప్పులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, విటమిన్ B6, ఫైబర్, కాల్షియం, ఐరన్ వంటివి ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. దీంతో అలసట, బలహీనతకు చెక్ చెప్పవచ్చు. ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొందరు పిస్తా పప్పు తినకూడదని వైద్యులు చెబుతున్నారు. ఇంతకీ ఎవరు తినకూడదు అంటే.. ఇటీవల కిడ్నీ సమస్యల కేసులు పెరుగుతున్నాయి. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం అనేది సర్వసాధారణమైంది. ఇలాంటి వారు కూడా పిస్తా పప్పులు తినకూడదు. ఎందుకంటే వీటిలో ఆక్సలేట్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యను మరింత పెంచుతుంది. దీన్ని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు రావడం లేదా కిడ్నీల పని తీరు దెబ్బతినడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ప్రస్తుత టెక్ యుగంలో దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు పెరిగింది అనేది కాదనలేని వాస్తవం. పేలవ జీవనశైలి కారణంగా చాలామంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ఈ సమస్య నుంచి బయట పడటానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే బరువు తగ్గాలనుకునే వారు పిస్తా పప్పులు తినకూడదు. ఎందుకంటే వీటిలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి బరువును మరింత పెంచుతాయి. కొందరు రెగ్యూలర్ గా మందులు వాడుతుంటారు. అలాంటి వారు కూడా ఈ పిస్తాను తినకపోవడమే బెటర్. ఎందుకంటే ఇవి మందులతో చర్య జరిపి శరీరంపై దుష్ప్రభావాలు కలిగిస్తాయి. పిస్తాలను తినాలనుకుంటే ముందు జాగ్రత్తగా డాక్టర్‌ను సంప్రదించడం బెటర్. చాలా మందికి తినే ఆహారంపై సరైన అవగాహన ఉండటం లేదు. జంక్, స్పైసీ, ఫ్రైడ్, ప్యాక్డ్ ఫుడ్స్ అతిగా తింటున్నారు. దీంతో పొట్ట ఆరోగ్యం దెబ్బతిని జీర్ణ సమస్యలు తలెత్తున్నాయి. అయితే జీర్ణ సమస్యలతో బాధపడేవారు పిస్తా పప్పులు తినకూడదు. ఎందుకంటే ఇవి శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తాయి. ఫలితంగా అజీర్ణం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల రిస్క్ పెరుగుతుంది. నట్స్, సీడ్స్ కొందరికి పడవు. వీటిని తినడం వల్ల అలర్జీ సమస్యలు వస్తాయి, జీర్ణం అవడం కూడా చాలా ఇబ్బందిగా మారుతుంది. ఈ పిస్తా శరీరానికి వేడిని కలిగిస్తూ దురద వంటి చర్మ సమస్యలకు కారణం అవుతుంది కాబట్టి కాస్త జీర్ణ సమస్యలు ఉన్న వారు దూరంగా ఉండటం బెటర్.. ఒకవేళ తినాలనుకుంటే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది అని గుర్తు పెట్టుకోండి. పిల్లలు కూడా వీటికి దూరంగా ఉండటం బెటర్. కొందరు సరిగ్గా నమలకుండానే తింటారు. దీంతో మింగేటప్పుడు పిస్తా లేదా దాని ముక్క గొంతులో ఇరుక్కుపోతే చాలా ఇబ్బంది అవుతుంది. అంతేకాదు ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంటుంది. అందుకే చిన్న పిల్లలకు పిస్తాలు ఇవ్వకపోవడం మంచిది.

# అధిక బరువుతో బాధపడుతున్నారా?



అధిక బరువు ఉండటం ఎప్పుడు సమస్యనే. ఇలా బరువు ఉండటం ఎవరికి నచ్చదు కూడా. అందుకే బరువు తగ్గేందుకు చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఇది పైకి తేలికగా కనిపించినప్పటికీ, చాలామందికి ఇది సాహసంలా కనిపిస్తుంది. కొందరు జిమ్, యోగా, డైట్, వర్కవుట్ వంటివి చేస్తూ సన్నగా మారడానికి ప్రయత్నిస్తుంటారు. మరికొందరు డైట్ పాటిస్తున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా సరే ఓ రెండు కిలోలు మాత్రమే తగ్గుతారు. మరి మీ బరువు తగ్గాలి అంటే ఏం చేయాలో ఓ సారి చూడండి. ఊబకాయం ఉంటే మధుమేహం, అధిక రక్తపోటు , కొలెస్ట్రాల్ వంటి సమస్యలను మరింత పెంచుతాయి. కాబట్టి ఊబకాయంతో బాధపడేవారు వీలైనంత త్వరగా బరువు తగ్గడం మంచిది. అందుకే బరువు తగ్గడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకోవచ్చు. మరి దీన్ని ఎలా ఉపయోగించాలి? అనే వివరాలు తెలుసుకోవాలంటే ఈస్టోరీ ఫాలో అవండి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మనం సైడ్ ఎఫెక్ట్స్ కు గురికాకుండా ఉండటం కూడా చాలా ముఖ్యం. కాబట్టి సహజ మార్గాల ద్వారా బరువు తగ్గడమే చాలా మంచిది అని గుర్తు పెట్టుకోండి.బరువు తగ్గడానికి మొదటి అడుగు తక్కువ కేలరీల ఆహారం తీసుకోవడం. కొన్ని శక్తివంతమైన పానీయాలు తాగడం వల్ల మీరు తేలికగా బరువు తగ్గవచ్చు. అటువంటి పానీయమే ఆపిల్ సైడర్ వెనిగర్. గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల వేగంగా బరువు తగ్గుతారు. ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో 2 క్యాప్సుల్స్ యాపిల్ సైడర్ వెనిగర్ బాగా కలిపి తీసుకోవాలి. భోజనానికి 15 నిమిషాల ముందు కూడా దీన్ని తీసుకోవచ్చు. ఎందుకంటే ఇది ఆహారం బాగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. కాబట్టి ఈ డ్రింక్‌ను తరచుగా తీసుకోకూడదని గుర్తుంచుకోండి. బరువు తగ్గడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో కూడా తెలుసుకుందాం. బరువు తగ్గాలనుకునే వారు రోజూ యాపిల్ సైడర్ వెనిగర్ తాగడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ఈ విధంగా మీరు కేలరీలను తగ్గించవచ్చు, కొవ్వును కరిగించవచ్చు మరియు వేగంగా బరువు తగ్గవచ్చు. ఈ అద్భుతమైన పానీయం అనేక విధాలుగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది అప్పుడప్పుడు ఆకలి బాధలను అరికడుతుంది. అనవసరమైన అనారోగ్యకరమైన ఆహారాన్ని నిరోధిస్తుంది. దీన్ని తాగడం వల్ల అదనపు కేలరీలు తీసుకోకుండా ఉంటాం.

# ప్రాసెస్ట్ ఫుడ్ తరచూ తింటున్నారా?



మనలో చాలా మంది ప్రాసెస్ట్ ఫుడ్ ను ఎక్కువగా తింటుంటారు. స్నాక్స్, చిప్స్, మ్యాగీ వంటి పదార్థాలు ఇష్టంగా లాగించేస్తుంటారు. అంతేకాదు చల్లగా ఉన్నాయంటూ కూల్ డ్రింక్స్ ను కూడా ఎక్కువగా తాగేస్తుంటారు.అయితే ఈ విధంగా తినడం, తాగడంతో ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్లే.. అదేంటి? అనుకుంటున్నారా? నిజమేనండి. ప్రాసెస్డ్ ఫుడ్ తినేవారి జీవిత కాలం తగ్గుతుందంట.ప్రస్తుత బిజీ కాలంలో ఏది అందుబాటులో ఉంటే దాన్నే తినేస్తున్నారు. టైం సరిగా లేకపోవడంతో టిఫిన్ మొదలుకుని భోజం వరకు చాలా వరకు ప్రాసెస్డ్ ఆహారం మీదే ఆధారపడి జీవిస్తున్నారని చెప్పుకోవచ్చు. ఈ క్రమంలోనే ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్, వివిధ రకాల స్నాక్స్ ఇలా అందుబాటులో ఉన్న వాటితో సరిపెట్టుకుంటున్నారు. పట్టణాల్లో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. ప్రాసెస్డ్ ఫుడ్ ను తీసుకోవడం వలన జీవిత కాలం తగ్గడంతో పాటు అకాల మరణం కూడా సంభవించే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉప్పు, చక్కెర మరియు కొవ్వు అధికంగా ఉండే ఈ ఫుడ్ ను తరచూ తినడం వలన శరీరానికి తగిన పోషకాలు అందవని తాజా అధ్యయనాలలో వెల్లడైందని తెలియజేస్తున్నారు. ఈ కారణంగానే బీపీ, మధుమేహంతో పాటు గుండె సంబంధిత వ్యాధులు మరియు క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. అంతేకాదు చిప్స్, బిస్కెట్ల వంటి అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తినడం వలన శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని.. ఇది చివరికి ప్రాణాపాయానికి దారి తీస్తుందని నిపుణులు తెలిపారు. దాంతోపాటుగా గుండె జబ్బులు, మూత్ర పిండాల వ్యాధి వంటి పలు సమస్యల బారిన పడే ఛాన్స్ ఉంది. అదేవిధంగా మెటబాలిక్ సిండ్రోమ్, స్థూలకాయం, ముసలితనం వంటి అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అధ్యయనాల్లో వెల్లడైంది. అందుకే రోజువారీ ఆహారంలో పది శాతం కన్నా ఎక్కువగా ఇటువంటి ఫుడ్ ను తీసుకోరాదని హెచ్చరిస్తున్నారు.

# రాత్రిళ్లు పాదాలు చల్లగా మారుతున్నాయా?



రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే, గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కానీ కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే ఆ విషయాన్ని ముందుగానే పసిగట్టడం ఎలా? ఏయే లక్షణాలు కన్పిస్తాయి? వంటి విషయాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ముఖ్యంగా పాదాలలో చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినట్లయితే పాదాలలోని ఈ కింది లక్షణాల ద్వారా చెప్పవచ్చు.రక్తంలో అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే ప్రారంభ లక్షణం.. కొంచెం నడిచినా లేదా కొంచెం ఎక్కువ పని చేసినా శ్వాస ఆడకపోవడం. అయితే, శ్వాస ఆడకపోవడానికి అనేక ఇతర కారణాలు ఉండవచ్చు. అందువల్ల, రక్త పరీక్ష లేకుండా కొలెస్ట్రాల్ పెరిగిందనే నిర్ధరణకు రాకూడదు.రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే పాదాలలో చాలా సమస్యలు వస్తాయి. వీటి ద్వారా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగిందో లేదో సులభంగా అర్థం చేసుకోవచ్చు. రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగితే రాత్రిపూట పాదాలు చల్లగా మారుతాయి. శీతాకాలం, వేసవి, వర్షాకాలం అయినా.. అన్ని సీజన్లలో దాదాపు రాత్రిపూట పాదాలు చల్లగా ఉంటే జాగ్రత్తగా ఉండాలి. మీ రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగిందని సంకేతం. అలాగే కాలి చీలమండల్లో ఆకస్మిక వాపు కనిపించినా విస్మరించవద్దు. ఇది అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతాలు కావచ్చు. ఈ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా రక్త పరీక్ష చేయించుకోవాలి. చాలా మందికి అరికాళ్లలో మంట వస్తుంది. సాధారణంగా శరీరంలో పిత్తం ఎక్కువగా ఉన్నప్పుడు ఇది జరుగుతుంది. అయితే రక్తంలో కొలెస్ట్రాల్ పెరుగుదల వల్ల కూడా ఇలా జరుగుతుంది. కాబట్టి దీనిని తేలిగ్గా తీసుకోకూడదు. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వల్ల కాళ్లలోని నరాలు దెబ్బతింటాయి. ఇది పాదాలలో నరాలు, పాదాల అరికాళ్ళు, కాలి వేళ్ళలో అస్థిరతకు దారితీస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగితే కనిపించే లక్షణాలలో ఇది ఒకటి.

## ప్రభాస్ కొత్త సినిమా టైటిల్ పొరపాటున లీక్ 'ఫౌజీ' ఫిక్సా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ప్రతి సినిమా పై అభిమానుల్లో ఉండే ఉత్సాహం చెప్పనవసరం లేదు. అలాంటి పరిస్థితుల్లో హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న కొత్త చిత్రంపై టైటిల్ ఏంటి అన్న ఆసక్తి నెలలుగా కొనసాగుతోంది. తాజాగా ఆ ఆసక్తికి అనుకోకుండా సమాధానం లభించినట్లు అనిపిస్తోంది.ప్రదీప్ రంగనాథన్ నోరుజారిందా?తన తాజా చిత్రం లి'డ్యూడ్'లి ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న హీరో ప్రదీప్ రంగనాథన్, మైత్రీ మూవీ మేకర్స్‌పై ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో, లిలి"నిర్మాతలు నాకు ప్రభాస్ సర్ చేస్తున్న లి'ఫౌజీ'లి సినిమా క్లిప్పింగ్స్ చూపించారు."లిలి అని చెప్పి ఒక్కసారిగా ఆగిపోయి నవ్వారు. ఇలా ఆయన అనుకోకుండా టైటిల్ బయటకు చెప్పేశారు. దీంతో సోషల్ మీడియాలో లిలి"ప్రభాస్ కొత్త సినిమా పేరు లి'ఫౌజీ'లి ఖాయం"లిలి అంటూ వార్త వైరల్‌లా మారింది.పీరియాడికల్ యాక్షన్ డ్రామాలి'సీతా రామం' వంటి హృదయానికి హత్తుకునే ప్రేమకథను అందించిన హను రాఘవపూడి, ఈసారి పూర్తిగా విభిన్నమైన జానర్ ఎంచుకున్నట్లు సమాచారం.స్వాతంత్ర్యానికి ముందు కాలంలో నడిచే పీరియాడికల్ యాక్షన్ డ్రామాలిలిగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రభాస్ ఇందులో ఒక శక్తివంతమైన సైనికుడి పాత్రలో కనిపించనున్నాడని తెలుస్తోంది.భారీ అంచనాల భారీ ప్రాజెక్టు.మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా భారీ బడ్జెట్ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. సోషల్ మీడియా స్టార్ ఇమాన్వీ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే చేతిలో లికల్కి 2898 ఎ.డి.లి, లిసలార్ పార్ట్ 2లి వంటి బిగ్ ప్రాజెక్టులు ఉన్న ప్రభాస్‌కు, లి'ఫౌజీ'లి కూడా అదే స్థాయి అంచనాలను అందుకుంటోంది.అధికారిక ప్రకటన ఎప్పుడు?ప్రదీప్ మాటలతో టైటిల్‌పై స్పష్టత వచ్చినప్పటికీ, మైత్రీ మూవీ మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినా సోషల్ మీడియాలో మాత్రం లిలి"ఫౌజీ మోడ్ ఆన్"లిలి అంటూ ఫ్యాన్స్ సంబరాలు ప్రారంభించారు. ప్పుడు అందరి కళ్లూ మైత్రీ మూవీ మేకర్స్‌పై టైటిల్ అనౌన్స్‌మెంట్ ఎప్పుడో చూడాలి!

## టెస్టు కెప్టెన్‌గా శుభమన్ గిల్ తొలి సిరీస్ విజయం ఖాతాలో



న్యూఢిల్లీ: టీమిండియా టెస్టు కెప్టెన్ శుభమన్ గిల్ తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. టెస్టు కెప్టెన్సీ చేపట్టిన తర్వాత తొలిసారి ఓ సిరీస్‌ను కైవసం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను ఇండియా క్లీన్ స్వీప్ చేసింది. దీంతో కెప్టెన్‌గా రెండో సిరీస్‌లోనే అతను విజయాన్ని తన రికార్డుల్లోకి చేరుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌కు కూడా సారథ్య బాధ్యతలను గిల్ చేపట్టాడు. విదేశీ గడ్డపై జరిగిన ఆ సిరీస్ 2-2 తేడాతో సమం అయ్యింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి సీనియర్ క్రికెటర్లు టెస్టు క్రికెట్‌కు దూరం కావడంతో.. వారి స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన గిల్ తన సారథ్య లక్షణాలతో ఆకట్టుకున్నాడు. ప్రధాన బ్యాటర్‌గా రాణించడంతో పాటు జట్టులోని ప్లేయర్లను మేనేజ్ చేసిన విధానంలోనూ గిల్ సక్సెస్ అయ్యాడు. విండీస్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత గిల్ మీడియాతో మాట్లాడారు. కెప్టెన్సీని గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. అయితే ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించే విధానాన్ని అలవరుచుకుంటున్నట్లు తెలిపారు. ఆటగాళ్లను ఎలా మ్యానేజ్ చేయాలన్న అంశాలను కూడా నేర్చుకున్నట్లు చెప్పారు. మ్యాచ్ పరిస్థితికి అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోవడం కీలకం అన్నారు. రెండో టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 300 పరుగల ఆధిక్యంలో ఉన్నామని, పిచ్ చాలా నిర్జీవంగా ఉందని, అందుకే ఫాలోఆన్ ఆడించామన్నారు. స్పీడ్ బౌలింగ్ వేసే ఆల్‌రౌండర్లు విదేశీ పిచ్‌లపై అవసరం ఉంటుందని, అందుకే నితీశ్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒక బ్యాటర్‌గా నిర్ణయాలు తీసుకుంటానని, కానీ కెప్టెన్‌గా కాదన్నారు. చిన్నతనం నుంచే జట్టును గెలిపించే తత్వాన్ని నేర్చుకున్నట్లు చెప్పారు. వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో ఇండియా స్వీప్ చేసింది. బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా చేతుల మీదుగా కెప్టెన్ శుభమన్ గిల్ ట్రోఫీని అందుకున్నారు. ఈ సిరీస్‌లో అద్భుత ప్రదర్శనక కనబరిచిన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మ్యాన్ ఆఫ్ సిరీస్ అవార్డు దక్కింది. ఓ టెస్టు మ్యాచ్‌లో జడేజా సెంచరీ చేశాడు. ఇక రెండు మ్యాచుల్లో కలిపి అతను 8 వికెట్లు కూడా తీసుకున్నాడు. అహ్మదాబాద్ ఇన్నింగ్స్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా దక్కిందతనికి. ఆరో స్థానంలో బ్యాటింగ్ చేపట్టడం సంతోషంగా ఉందన్నాడు. కోచ్ గౌతం గంభీర్ తనకు అవకాశం కల్పించినట్లు జడేజా పేర్కొన్నాడు. ఇక ఢిల్లీలో జరిగిన రెండో టెస్టులో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కుల్దీప్ యాదవ్‌కు దక్కింది. ఈ మ్యాచ్‌లో అతను 8 వికెట్లు తీసుకున్నాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 5, రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసుకున్నాడతను. అహ్మదాబాద్ టెస్టుతో పోలిస్తే ఇది భిన్నమైన వికెట్ అని అన్నాడు. ఎక్కువ సంఖ్యలో ఓవర్లు వేయడం ఓ ఛాలెంజ్ అని, దాన్ని ఎంజాయ్ చేసినట్లు చెప్పాడు. ఢిల్లీ పిచ్‌పై పెద్దగా స్పిన్ లేదని, వికెట్ డ్రైగా ఉందన్నాడు. బ్యాటర్లను ఔట్ చేయడం ఆనందాన్నిస్తుందన్నాడు. కీలక సమయాల్లో జడేజా తనకు సహకరించినట్లు చెప్పాడు.

## దీపావళికి సిద్ధమైన కిరణ్ అబ్బవరం 'కె ర్యాంప్'




యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం లిలి'కె ర్యాంప్'లిలి విడుదలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ చిత్రం ముందుగా ఓవర్సీస్‌లో సందడి చేయబోతోంది. ఓవర్సీస్ ప్రీమియర్స్ ముందుగా చిత్రబృందం అధికారిక సమాచారం ప్రకారం, లిలిఅక్టోబర్ 17 నుంచి విదేశాల్లో గ్రాండ్ ప్రీమియర్ షోలులిలి ప్రారంభం కానున్నాయి. ఇక లిలిఅక్టోబర్ 18న దీపావళి కానుకగాలిలి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్ పండుగ సీజన్‌లో కుటుంబంతో కలిసి నవ్వులు పంచుకునేలా ఈ సినిమాను రెడీ చేశామని టీమ్ చెబుతోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్లు మంచి పాజిటివ్ వైబ్ సృష్టించాయి. దీపావళి సందర్భంగా థియేటర్లలో నవ్వులు పగలగొట్టే ప్రయత్నంగా 'కె ర్యాంప్' సిద్ధమవుతోంది. కిరణ్ అబ్బవరం కామెడీ టైమింగ్‌పై నమ్మకం ఉన్న ఫ్యాన్స్ ఇప్పటికే రిలీజ్ కోసం వేచి చూస్తున్నారు. "దీపావళి ఫెస్టివల్‌కి నవ్వుల ర్యాంప్ రెడీ – 'కె ర్యాంప్' నుంచి ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ!

## వెస్టిండీస్‌పై చారిత్రాత్మక విజయం ప్రపంచ రికార్డు సమం..



వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేసింది. రెండు టెస్ట్‌ల్లోనూ విండీస్ జట్టును చిత్తు చేసింది. ఢిల్లీలో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ప్రపంచ రికార్డును సమం చేసింది. ఒక ప్రత్యర్థి జట్టుపై వరుసగా పది టెస్ట్ సిరీస్ విజయాలను సాధించిన జట్టుగా ప్రపంచ రికార్డును సమం చేసింది. వెస్టిండీస్‌పై భారత్ సాధించిన 10వ టెస్ట్ సిరీస్ విజయం ఇది. దీంతో ఒక ప్రత్యర్థిపై అత్యధిక సిరీస్ విజయాలు సాధించిన ప్రపంచ రికార్డును టీమిండియా సమం చేసింది. ఇప్పటివరకు ఆ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉంది. విండీస్‌పై భారత్ విజయ పరంపర 2002లో ప్రారంభమైంది. అప్పట్నుంచి ఇప్పటివరకు విండీస్‌తో ఒక్క టెస్ట్ సిరీస్‌ను కూడా టీమిండియా కోల్పోలేదు. తాజా విజయంతో విండీస్‌పై వరుసగా 10 సిరీస్ విజయాలు సాధించిన దక్షిణాఫ్రికా రికార్డును టీమిండియా సమం చేసింది. 1998- 2024 మధ్య విండీస్‌పై దక్షిణాఫ్రికా వరుసగా 10 సిరీస్ విజయాలు సాధించింది.ప్రత్యర్థిపై వరుసగా అత్యధిక టెస్ట్ సిరీస్ విజయాలు:ఇండియా - వెస్టిండీస్ (2002-25) - 10 దక్షిణాఫ్రికా - వెస్టిండీస్ (1998-24) - 10 ఆస్ట్రేలియా - వెస్టిండీస్ (2000-22) - 9 ఆస్ట్రేలియా - ఇంగ్లాండ్ (1989-2003) - 8 శ్రీలంక - జింబాబ్వే (1996-20) - 8 స్వదేశంలో అత్యంత విజయవంతమైన మూడో జట్టు: టెస్ట్ క్రికెట్‌లో స్వదేశంలో అత్యధిక విజయాలు సాధించిన మూడో జట్టుగా కూడా భారత్ అవతరించింది. టీమిండియా ఇప్పటివరకు స్వదేశంలో 296 మ్యాచ్‌లు ఆడి 122 విజయాలు సాధించింది. భారత్ కంటే ముందు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఉన్నాయి.స్వదేశంలో అత్యధిక టెస్టు విజయాలు: ఆస్ట్రేలియా: 450 మ్యాచ్‌ల్లో 262 విజయాలు, ఇంగ్లాండ్: 558 మ్యాచ్‌ల్లో 241 విజయాలు ,భారతదేశం: 296 మ్యాచ్‌ల్లో 122 విజయాలు, దక్షిణాఫ్రికా: 254 మ్యాచ్‌ల్లో 121 విజయాలు, వెస్టిండీస్: 270 మ్యాచ్‌ల్లో 95 విజయాలు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com